సాక్షి అనకాపల్లి

గురువారం । 11 । ఏప్రిల్ । 2024



హరే రామ సంకీర్తన ప్రారంభం

పద్మనాభం: శ్రీరామనవమిని పురస్కరించుకుని పెంట రామాలయంలో 8 రోజుల హరేరామ సంకీర్తన ప్రారంభమైంది.



విద్యార్థులకు ఓరియంటేషన్

విశాఖ: ఏయూ దూరవిద్య కేంద్రంలో ఇటీవల చేరిన విద్యార్థులకు బుధవారం ఆన్‌లైన్ విధానంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు.

గరిష్ఠం/కనిష్ఠం
37.5/24.0

వాతావరణం

తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. వేడి, తేమతో అసౌకర్య వాతావరణం ఏర్పడవచ్చని ఆర్ఏఆర్ఎస్ వాతావరణ విభాగం శాస్త్రవేత్త గౌరి తెలిపారు.

న్యూస్‌రీల్

ఈద్ ముబారక్

- నేడు రంజాన్ పర్వదినం
- వేడుకలకు మసీదులు ముస్తాబు



విద్యుద్దీపాలంకరణలో కశింకోట నూరి మసీదు

కశింకోట: రంజాన్ పండుగను గురువారం జరుపుకునేందుకు జిల్లావ్యాప్తంగా మసీదులు ముస్తాబయ్యాయి. ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు బుధవారం సాయంత్రం విరమించారు. కశింకోటలోని పురాతన జామియా, నూరి మసీదులు, చింతలపాలెంలోని మసీదులో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. దుస్తులు, టోపీలు, సెంటు, సుర్మాతోపాటు సేమ్యా, జీడిపప్పు, కిస్‌మిస్ కొనుగోళ్లతో అనకాపల్లి, కశింకోట, పాయకరావుపేట, యలమంచిలి, నర్సీపట్నం మార్కెట్లలో సందడి నెలకొంది. హిందూ, ముస్లిం సోదరులు మత సామరస్యాన్ని చాటుకునేందుకు రంజాన్ ఎంతగానో దోహదపడుతుంది. నమాజు పూర్తయిన తరువాత ముస్లిం సోదరులను హిందూ సోదరులు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెబుతారు. ముస్లిం సోదరులు వారిని తమ ఇళ్లకు ఆహ్వానించి రంజాన్ ప్రత్యేకత అయిన సేమ్యా పాయసాన్ని వారికి తినిపిస్తారు.

ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడుకు ప్రశంసాపత్రం



విజయవాడలో ప్రశంసా పత్రం అందుకుంటున్న మహాలక్ష్మినాయుడు

రావికమతం: విజన్ 2025 కార్యక్రమంలో కీ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి మంచి పనితీరు కనబరిచిన మండల ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మినాయుడు ఏపీ సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. విజయవాడలోని ఆ శాఖ కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. దివ్యాంగ విద్యార్థులకు డిజిటల్ ట్యాబ్‌లలో ఉన్న యాప్‌లు, వాటి ఉపయోగాలు, వాటి ద్వారా బోధన అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా విజన్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారానే కాక ఆన్‌లైన్ ద్వారా ఎందరెందరో దాతల ద్వారా పలు పరికరాలను అందించేలా చేసి మహాలక్ష్మినాయుడు గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. రాష్ట్ర సమగ్ర శిక్ష విభాగం కార్యక్రమంలో కీ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన మహాలక్ష్మి నాయుడు 26 జిల్లాల్లోని ప్రత్యేక ఉపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్లకు ఆయా యాప్‌లపై ప్రత్యేక మెలకువలు అందించారు. ఇందుకుగాను ఆయనను విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అభినందించి ప్రశంసా పత్రాన్ని అందించారు.

అక్రమ మద్యం కేసులో మరో నలుగురు అరెస్టు

- అసలు సూత్రధారుల కోసం దర్యాప్తు ముమ్మరం

మునగపాక: అక్రమ మద్యం కేసులో బుధవారం మరో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పి.ప్రసాదరావు తెలిపారు. ఇప్పటికే నలుగురు వ్యక్తులు ఈ కేసులో రిమాండ్‌లో ఉండగా మరో నలుగురికి కూడా ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. యలమంచిలి మండలం సోమలింగపాలెం గ్రామంలో అనధికారికంగా దాచి ఉంచిన 39,168 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కేసు దర్యాప్తులో భాగంగా పలు వివరాలు సేకరించిన పోలీసులు సోమలింగపాలెం గ్రామానికి చెందిన పిల్లా నాగసాయితోపాటు కోనాల వెంకట సత్యనారాయణరెడ్డి, ఐరిగండిల్ల మోహన్, ముద్దనుగుల రాజుల ప్రమేయం కూడా ఉన్నట్లు గుర్తించారు. అసలు సూత్రధారి ఎవరనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఐఆర్ఈఎల్, స్టీల్‌ప్లాంట్ సీఎండీల భేటీ

ఉక్కునగరం: ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్(ఐఆర్ఈఎల్) సీఎండీ డాక్టర్ దీపేంద్ర సింగ్‌తో స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ సమావేశమయ్యారు. స్టీల్‌ప్లాంట్‌లో బుధవారం జరిగిన ఈ భేటీలో ఇరు సంస్థల మధ్య ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి(ఆర్ అండ్‌డీ) కార్యక్రమాలకు గల అవకాశాల గురించి చర్చించారు. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఉత్పత్తుల గురించి సీఎండీ భట్‌ను దీపేంద్ర సింగ్ అడిగి తెలుసుకున్నారు. స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ ఎస్.సి.పాండే, ఐఆర్ఈఎల్ డైరెక్టర్ ఆర్.ఎ.ఖలే పాల్గొన్నారు.

భలే మంచి లంచ్ బేరం

టీడీపీ నాయకుల నోట్ల రాజకీయం

- లంచ్, డిన్నర్‌కి పిలవడం.. బేరాలు మాట్లాడటం..
- సర్పంచ్ నుంచి ఇన్‌చార్జి వరకూ ఒక్కొక్కరికీ ఒక్కో రేటు
- భీమిలిలో ఓ నేతను రూ.2 కోట్లకు కొనుగోలు చేసిన గంటా
- సర్పంచ్‌కు రూ.2 లక్షలు.. ఎంపీటీసీకి రూ.3 లక్షలు
- బేరం కుదరగానే కండువాలు మార్చేస్తున్న చోటా నేతలు

సాధారణంగా ఒక హోటల్‌లో లంచ్ చేస్తే సుమారు రూ.500 బిల్లు అవుతుంది.. అదే స్టార్ హోటల్ అయితే రూ.1000 నుంచి రూ.1500. కానీ ఉమ్మడి విశాఖ జిల్లాలోని టీడీపీ నేతల ఇళ్లల్లో మాత్రం లంచ్ ఖరీదు రూ.లక్షల్లోనే ఉంటుంది. లంచ్ ఒక్కటే కాదు.. టీ, టిఫిన్, డిన్నర్ ఏదైనా చాలా ఖరీదు చేసేశారు. ఇంతకీ ఈ లక్షల రూపాయల లంచ్ గురించి తెలుసుకుంటే నోరెళ్లబెట్టాల్సిందే.



సాక్షి, విశాఖపట్నం : సార్వత్రిక సమరం సమీపిస్తున్న తరుణంలో ఓటమి తప్పదని గ్రహించిన టీడీపీ అడ్డదారులు తొక్కుతోంది. ఓట్ల రాజకీయంతో పనికాదని గ్రహించి.. నోట్ల రాజకీయాలకు తెర తీసింది. ప్రత్యర్థి పార్టీ నేతలను లంచ్, డిన్నర్‌కి పిలిచి బేరాలు పెడుతోంది. సర్పంచ్ నుంచి నియోజకవర్గ ఇన్‌చార్జి వరకూ ఒక్కొక్కరికీ ఒక్కో రేటు నిర్ణయించేస్తోంది. ఇందులో సిద్ధ హస్తుడుగా ఉన్న గంటా శ్రీనివాసరావును ఆదర్శంగా తీసుకొని.. అన్ని నియోజకవర్గాల్లోనూ టీడీపీ నేతలు ఇదే ఫార్ములా అవలంబిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ నేతలను సంతలో పశువుల్లా బేరాలాడి కొనేస్తే చాలని లెక్కల్లో తలమునకలయ్యారు. లంచ్, డిన్నర్ పేరుతో లక్షలు ముట్టజెబుతున్నారు.

గంటా రూటే సేప‘రేటు’

టీడీపీ పెద్దల కాళ్లా వేళ్లా బతిమాలి ఎట్టకేలకు భీమిలి టికెట్ సాధించుకున్న గంటాకు ఎన్నికలంటే డబ్బుతో గెలవడమే అనే నైజం. ప్రజలన్నా నాయకులన్నా ఆయన దృష్టిలో ఓటును, వ్యక్తిత్వాన్ని అమ్ముకునే మనస్తత్వం కలవారు. రూ.500కి వెయ్యకపోవచ్చు.. రూ.వెయ్యికి వెయ్యకపోవచ్చు.. రూ.2 వేలు.. ఇలా.. ఏదో ఒక నంబర్ దగ్గర ఓటరు తనకు లొంగుతారనే విర్రవీగే మనస్తత్వంతో రాజకీయాలు చెయ్యడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా మారిపోయింది. ఇదే మాదిరిగా చోటా మోటా నాయకులకు సైతం వెలకడుతున్నారు. గంటా ఒక్కరే కాదు టీడీపీ నుంచి టికెట్ కొనుక్కున్న ప్రతి ఒక్క నాయకుడూ ఇదే రీతిలో ఆలోచిస్తూ రాజకీయాల్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు.

విలువలు అమ్ముకుంటూ రాయ‘బేరాలు’

వెన్నుపోటు రాజకీయాలు మొదలైనప్పటి నుంచి విలువలను విడిచిపెట్టి అడ్డగోలుకు కేరాఫ్‌గా మారిపోయింది టీడీపీ. అంతా ఆ తాను ముక్కలే అన్నట్లుగా పార్టీలో ఉన్నవారంతా కనీస విలువలు లేకుండా వ్యవహరిస్తున్నారు. డబ్బుతోనే ఏదైనా సాధ్యమనే అహంకారంతో విర్రవీగుతున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ టీడీపీ అభ్యర్థులు తమ ఇంటికి లేదా సమీపంలో ఉన్న ఓ హోటల్‌కి భోజనానికి ఆహ్వానించడం.. రాయ‘బేరాలు’ మాట్లాడుకోవడమే పరమావధిగా రాజకీయాలు చేస్తున్నారు. బేరం కుదిరిన వెంటనే చోటా నేతలు కండువాలు కప్పేసుకుంటున్నారు.

- చోడవరంలో టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు ఇటీవలే పలువురు ప్రత్యర్థి పార్టీ నేతలను నోట్ల కట్టలతో కొనుగోలు చేసుకున్నారు.
- పాయకరావుపేటలో వంగలపూడి అనిత.. ఓ హోటల్‌లో సామాజికవర్గ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులను ఆత్మీయ సమావేశం పేరిట ఆహ్వానించారు. ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడుతూ సర్పంచ్‌కు రూ.2 లక్షలు, ఎంపీటీసీ సభ్యుడికి రూ.5 లక్షలు, 100 ఓట్లు ప్రభావితం చేసే సామాజికవర్గ నాయకుడికి రూ.5 లక్షలకు బేరం పెట్టేసుకున్నారు.
- పెందుర్తిలో పంచకర్ల రమేష్‌బాబు సైతం అదే రాయబేరాలు సాగిస్తున్నారు. ఈయన రూ.లక్ష నుంచి తన బేరాలు మొదలు పెడుతున్నారు.

ఇవి కేవలం మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ప్రతి నియోజకవర్గంలోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గడపగడపకు వెళ్లి ప్రజలకు ఇంకా అందించాల్సిన మౌలిక సదుపాయాలు, వారి అభిప్రాయాలు సేకరిస్తుంటే.. టీడీపీ అభ్యర్థులు మాత్రం.. నేతల కొనుగోలులో బిజీబిజీగా గడుపుతున్నారు.

రూ.2 కోట్లకు డీల్..!

భీమిలి నియోజకవర్గంలో జరిగిన బేరం ఖరీదు అక్షరాలా రూ.2 కోట్లు. ఇక్కడ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ నాయకుడి మద్దతును టీడీపీ నేతలు కోరారు. అతడు ఒప్పుకోలేదు. బతిమలాడారు.. లంచ్, డిన్నర్‌కు ఆహ్వానించారు. పనవ్వలేదు. స్వయంగా వాళ్లే భోజనానికి వెళ్లారు. అర కోటి నుంచి బేరం మొదలైంది... చివరికి రూ.2 కోట్లకు డీల్ కుదిరింది. అక్కడికి వచ్చిన వారు కూడా ఆశ్చర్యపోయారు. అలాగే భీమిలిలో ఓ జెడ్పీటీసీ సభ్యుడికి రూ.10 లక్షల ధర పలికింది. మరికొందరు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులకు బేరాలు కుదిరినట్లు తెలిసింది. కొంతమంది మాజీ నేతలు, పలుకుబడి ఉన్న నేతలకు కూడా మరో రేటు ఫిక్స్‌చేసినట్లు సమాచారం.

సీఎం రమేష్ రాకతో పెరిగిన రేట్లు

300 మంది రౌడీ మూకలను వెంటబెట్టుకొని అనకాపల్లిలో అడుగుపెట్టిన మాజీ టీడీపీ, ప్రస్తుత బీజేపీ నేత సీఎం రమేష్ రాకతో.. ఆయా ప్రతినిధులు తమ రేట్లను అమాంతం పెంచేసుకుంటున్నారు. తమను నమ్ముకొని ఉన్న ప్రజలను పక్కన పెట్టేసి.. తమకింత ఇస్తే చాలు.. మీ పార్టీ కండువా కప్పేసుకుంటామంటూ బేరాలాటలో మునిగి తేలుతున్నారు. ఎన్నికల సమయంలో డబ్బులకు అమ్ముడుపోయి.. పార్టీ కండువాలు మార్చేసుకుంటూ.. టీడీపీ పంచన చేరుతున్న నేతలను చూసి జనం ఛీ కొడుతున్నారు. ఇలాంటి వారినా మనం సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, జెడ్పీటీసీగా గెలిపించామా అని అసహ్యించుకుంటున్నారు.

అభ్యంతరాలన్నీ పరిశీలిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

తుమ్మపాల: రాజకీయ పార్టీల నుంచి వచ్చిన అభ్యంతరాలన్నింటినీ పరిశీలించి, పరిష్కరిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభ్యంతరాలను ఆధారాలతో సహా సమర్పించాలన్నారు. మార్చి 16 వరకు ఉన్న సప్లిమెంటరీ ఓటర్ల జాబితాను ఏప్రిల్ 25వ తేదీన అందజేస్తామని చెప్పారు. ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల ప్రక్రియ, 29 వరకు ఉపసంహరణ ఉంటుందని వివరించారు.

అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ఈవీఎంలను ప్రదర్శించి ర్యాండమ్‌గా తనిఖీ చేస్తామని చెప్పారు. వీటికి అన్ని పార్టీల వారు ఏజెంట్లను పంపించాలని సూచించారు. పార్లమెంట్ ఏఆర్‌వో, జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో ఎన్నికల సౌకర్యకేంద్రం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఓటర్ గైడ్ అనే కరపత్రాన్ని విడుదల చేశామని, దానిలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఓటరుగా నమోదవడం, దివ్యాంగులు, 85 ఏళ్లు దాటిన వారికి ఓటువేసేందుకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఎన్నికలు, పార్టీలు, ఓటింగ్‌పై పూర్తి సమాచారం ముద్రించినట్టు వివరించారు.

నామినేషన్లకు ముందు ఇంటింటి ప్రచారానికి ఎటువంటి ఆంక్షలు లేవని, శాంతి భద్రతల దృష్ట్యా స్టేషన్ హౌస్ అధికారికి సమాచారం ఇవ్వాలని, ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌వో బి.దయానిధి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.హేమంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డీటీ రవికుమార్, వివిధ పార్టీల నాయకులు మాజీ ఎమ్మెల్సీ బి.నాగ జగదీశ్వరరావు, ఎంపీపీ గొర్లె సూరిబాబు, డి.పరమేశ్వరరావు, అల్లు రాజు, డి.సంతోష్, కె.హరనాథబాబు, జి. చిన్నారావు పాల్గొన్నారు.

సీఎం బస్సుయాత్రకు సన్నాహాలు



సీఎం బస్సు యాత్ర రూట్ మ్యాప్ రూపకల్పన సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డితో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, బొడ్డేడ ప్రసాద్, మలసాల భరత్‌కుమార్

- రూట్ మ్యాప్ గురించి చర్చించిన వైవీ సుబ్బారెడ్డి
- ఈనెల 20న జిల్లాలో ప్రవేశించనున్న బస్సు యాత్ర

కశింకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రను జిల్లాలో ఈనెల 20వ తేదీ నుంచి నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఏఎస్ పేటలోని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ నివాసంలో బస్సు యాత్ర రూట్ మ్యాప్ గురించి పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి బుధవారం రాత్రి చర్చించారు. పాయకరావుపేట నుంచి ప్రారంభమయ్యే బస్సు యాత్ర యలమంచిలి, తాళ్లపాలెం, కశింకోట, అనకాపల్లి, తుమ్మపాల మీదుగా సాగుతుంది. అనంతరం చోడవరం నియోజకవర్గంలో ప్రవేశిస్తుంది. ఈ మేరకు రూట్ మ్యాప్‌ను రూపొందించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా మలసాల భరత్‌కుమార్ సుబ్బారెడ్డికి దుశ్శాలువా కప్పి సత్కరించారు. పార్టీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు, మాజీ ఎంపీపీ మలసాల ధనమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మలసాల కిషోర్, పార్టీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అవినీతికి ఆస్కారం లేని పారదర్శక పాలన

- పెద్ద కొడుకు జగన్‌కే అవ్వా తాతల ఆశీర్వాదం
- ఓటర్లు నాన్ లోకల్ నేతలకు బుద్ధి చెబుతారు
- ఎన్నికల ప్రచారంలో బూడి, మలసాల



గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్, ఎంపీ బీవీ సత్యవతి

అనకాపల్లి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడా ఒక్క రూపాయి అవినీతి జరగలేదని, పూర్తి పారదర్శకంగా సీఎం జగన్ పాలన సాగించారని ఉపముఖ్యమంత్రి, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ తెలిపారు. బుధవారం 80వ వార్డు పరిధిలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని హారతులు ఇచ్చి దీవించారు. ఈ సందర్భంగా బూడి మాట్లాడుతూ సంక్షేమ పథకాల నగదును అక్కాచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమచేశామని చెప్పారు.

టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు అరాచకాలకు పాల్పడ్డాయని తెలిపారు. అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీనే తెల్లారక ముందే వృద్ధాప్య పింఛన్లు అందాయంటే అది వారి పెద్ద కొడుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చలవేనని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జిల్లాలో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు కడప నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్‌ను దిగుమతి చేశారని, జిల్లా ప్రజలు ఎన్నికల్లో స్థానికులకే పట్టం కడతారని చెప్పారు. గడిచిన ఎన్నికల్లో నూకారపు సూర్యప్రకాష్, అల్లు అరవింద్ వంటి అభ్యర్థులకు జిల్లా ప్రజలు బుద్ధి చెప్పారని, రానున్న ఎన్నికల్లో సీఎం రమేష్‌కు అదే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ విద్యావంతుడినైన తనను ఎమ్మెల్యేగా దీవిస్తే అనకాపల్లిని అభివృద్ధి చేస్తానని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఏ సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, మరీ ముఖ్యంగా మహిళలకు చేసిన మేలును మరే ముఖ్యమంత్రి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు బి.వి.సత్యవతి, కార్పొరేటర్ కొణతాల నీలిమా భాస్కర్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, వివిధ దేవస్థానాల చైర్మన్లు కె.ఎస్.నాయుడు, కొణతాల మురళీకృష్ణ, ఆళ్ల నాగేశ్వరరావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనర్సింహారావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు–2 వేగి త్రినాథ్, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 30 టీడీపీ కుటుంబాలు



ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ శ్రేణులు

నర్సీపట్నం : నాతవరం మండలం, చమ్మచింత గ్రామానికి చెందిన 30 టీడీపీ కుటుంబాలు క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి పార్టీకి ఆహ్వానించారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరామని వారు తెలిపారు. ఎన్నికల్లో కష్టపడి పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

చందనోత్సవం సీఎఫ్‌వోగా రామచంద్రమోహన్



సింహాచలం: సింహాచలం క్షేత్రంలో వచ్చే నెల 10న జరిగే చందనోత్సవానికి రాష్ట్ర దేవదాయశాఖ తరఫున చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా ఆ శాఖ అడిషనల్ కమిషనర్ కె.రామచంద్రమోహన్ నియమితులయ్యారు. ఈ మేరకు దేవదాయశాఖ ఈనెల 9న ఉత్తర్వులు జారీ చేసింది. కాగా రామచంద్రమోహన్ 2013 నుంచి 2019 వరకు సింహాచలం దేవస్థానం పూర్తిస్థాయి ఈవోగా పనిచేశారు. 2007–08లో దేవదాయశాఖ విశాఖ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తూ సింహాచలం దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా కూడా విధులు నిర్వర్తించారు. 2008లోను, 2013 నుంచి 2019 వరకు కలిపి ఈవోగా ఎనిమిది చందనోత్సవాలను నిర్వహించారు. ప్రస్తుతం రామచంద్రమోహన్ దేవదాయశాఖ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తూనే అన్నవరం దేవస్థానం ఈవోగా కూడా విధులు నిర్వర్తిస్తున్నారు.

రైళ్ల రాకపోకలకు 3,4 ప్లాట్‌ఫాంలు సిద్ధం

తాటిచెట్లపాలెం:

విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో 3, 4 ప్లాట్‌ఫారాలను రైళ్ల రాకపోకలకు సిద్ధం చేశారు. ఈ నెల 8న మూడవ నంబర్ గేట్ ఎదురుగా 3, 4 ప్లాట్‌ఫాంల మధ్య పాదచారుల వంతెన కుంగిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ప్లాట్‌ఫాంలపై నుంచి రైళ్ల రాకపోకలను నిషేధించారు. యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టిన వాల్తేర్ డివిజన్ అధికారులు.. ముందుగా ఈ ప్లాట్‌ఫాంలను రైళ్ల రాకపోకలకు సిద్ధం చేశారు. భద్రత చర్యల్లో భాగంగా 3–4 ప్లాట్‌ఫాంల మధ్య వంతెనకు సంబంధించిన గర్డర్లను, స్టీల్ ట్రస్‌లను తొలగిస్తున్నారు. పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున.. ప్రస్తుతానికి ప్రయాణికులను ఈ వంతెనపైకి అనుమతించడం లేదు. త్వరలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే నుంచి ఉన్నతస్థాయి అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నారు. అనంతరం వంతెనను ప్రయాణికుల కోసం అందుబాటులోకి తీసుకువస్తామని రైల్వే అధికారులు తెలిపారు. చీఫ్ బ్రిడ్జి ఇంజినీర్ రాజ్‌కుమార్, చీఫ్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇంజినీర్ బి.శ్రీనివాసరావు, వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్, ఏడీఆర్ఎం, సివిల్ ఇంజినీరింగ్ అధికారులు బుధవారం ఈ పనులను పర్యవేక్షించారు.

మరిడమ్మ నగలు ఎండోమెంట్‌కు అప్పగిస్తా..

- నగదుపై వివరణ ఇవ్వకపోతే అయ్యన్నపై కేసు పెడతా
- చింతకాయల సన్యాసిపాత్రుడు స్పష్టీకరణ
- పండగ దేవదాయ శాఖే నిర్వహించాలని డిమాండ్



ఎమ్మెల్యే గణేష్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న చింతకాయల సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం: శ్రీమరిడి మహాలక్ష్మి అమ్మవారి నగదుపై వివరణ ఇవ్వకపోతే అన్న అయ్యన్నపాత్రుడిపై తాను కేసు పెడతానని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గణేష్‌తో కలిసి ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. అమ్మవారి నగదు అప్పగించకపోతే తనపై కేసు పెడతానని అయ్యన్న చేసిన వ్యాఖ్యలను సన్యాసిపాత్రుడు బుధవారం ఖండించారు. మరిడి మహాలక్ష్మి అమ్మవారి నగలు తన దగ్గరే ఉన్నాయని వెల్లడించారు. అమ్మవారి నగలు ప్రజల చందాలతో చేసినవైనందున అన్న అయ్యన్నపాత్రుడికి, ఆయన కుటుంబ సభ్యులకు ఇచ్చే ప్రసక్తి లేదన్నారు. ప్రజల సొమ్ము కాబట్టి ప్రభుత్వానికి చెందేలా చేస్తానన్నారు. మరిడమ్మ పండగ రోజున ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, గ్రామ పెద్దల సమక్షంలో దేవదాయశాఖ అధికారులకు అప్పగిస్తానని వెల్లడించారు. అయ్యన్నపాత్రుడి వద్ద అమ్మవారి నగదు రూ.6 లక్షలున్నాయని, ఆ సొమ్ముతోపాటు ఏమైనా నగలుంటే దేవదాయ శాఖకు అప్పగించాలన్నారు. నగదు అప్పగించని పక్షంలో అయ్యన్నపాత్రుడిపై కేసు పెట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ‘నీ దగ్గర ఉన్న నగదు, వస్తువులు, నా దగ్గర ఉన్న నగలు అప్పగిస్తే అమ్మవారు మన కుటుంబాన్ని చల్లగా చూస్తుంద’ని హితవు పలికారు. అమ్మవారి ఆలయం దేవదాయశాఖ ఆధీనంలో ఉన్నందున పండగ కూడా ఆ శాఖ అధికారులే నిర్వహిస్తారన్నారు. మా ఇలవేల్పు అమ్మవారి పండగ మేమే చేస్తామంటే కుదరదన్నారు. అమ్మవారి పండగను రాజకీయం చేయడం సరికాదన్నారు. దేవదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలోనే అమ్మవారి పండగ జరుగుతుందన్నారు.

క్లుప్తంగా

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం: వేసవి ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈస్ట్ కోస్ట్ రైల్వే పలు ప్రత్యేక రైళ్లు ఆయా తేదీల్లో నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి ఓ ప్రకటనలో తెలిపారు.

- సికింద్రాబాద్ – సంత్రగచ్చి (07223) సమ్మర్ స్పెషల్ సికింద్రాబాద్‌లో ఈ నెల 19, 26, మే 3, 10, 17, 24, 31, జూన్ 7, 14, 21, 28న ఉదయం 7.05 గంటలకు బయల్దేరి అదే రోజు రాత్రి 7.55 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 7.57 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10.30 గంటలకు సంత్రగచ్చి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సంత్రగచ్చి – సికింద్రాబాద్ (07224) సమ్మర్ స్పెషల్ సంత్రగచ్చిలో ఈ నెల 20, 27, మే 4, 11, 18, 25, జూన్ 1, 8, 15, 22, 29న మధ్యాహ్నం 12.20 గంటలకు బయల్దేరి మరుసటిరోజు తెల్లవారుజామున 2.03 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడి నుంచి 2.05 గంటలకు బయల్దేరి అదే రోజు మధ్యాహ్నం 2.45 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.
- సికింద్రాబాద్ – షాలిమర్ (07225) సమ్మర్ స్పెషల్ సికింద్రాబాద్‌లో ఈ నెల 15, 22, 29, మే 6, 13, 20, 27, జూన్ 3, 10, 17, 24న ఉదయం 4.30 గంటలకు బయల్దేరి అదేరోజు మధ్యాహ్నం 2.30 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 2.35 గంటలకు బయల్దేరి మరుసటిరోజు ఉదయం 6.05 గంటలకు షాలిమర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షాలిమర్ – సికింద్రాబాద్ (07226) సమ్మర్ స్పెషల్ షాలిమర్‌లో ఈ నెల 16, 23, 30, మే 7, 14, 21, 28, జూన్ 4, 11, 18, 25న ఉదయం 10 గంటలకు బయల్దేరి మరుసటి రోజు తెల్లవారుజామున 1.25 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడి నుంచి 1.30 గంటలకు బయల్దేరి అదేరోజు మధ్యాహ్నం 1 గంటకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

హ్యూమన్ రైట్స్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా మాధవీలత

విశాఖ లీగల్ : జాతీయ మానవ హక్కుల పరిక్షణ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నగరానికి చెందిన మహిళా న్యాయవాది కె.మాధవీలత నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం జాతీయ అధ్యక్షుడు టి.ఎస్.రామచంద్రనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర పరిధిలో మానవ హక్కుల ఉల్లంఘన, అవినీతి ఆరోపణలు, మహిళల పట్ల అకృత్యాలపై ఫిర్యాదులను స్వీకరించి బాధితులకు న్యాయ సహాయం ఆమె అందిస్తారు. ఆమె నియామకం పట్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బెవర సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దంత నరేష్‌కుమార్, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ఎస్.కృష్ణమోహన్, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రచారంలో వైఎస్సార్‌సీపీ జోష్



ఆడపడుచులూ ఆశీర్వదించండి : ఉద్దండపురంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు (నక్కపల్లి)



మీ మనసే బంగారం : నగల వ్యాపారులను ఓటు వేయాలని కోరుతున్న యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు (యలమంచిలి రూరల్)



విజయీభవ : ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గణేష్‌కు హారతులు పడుతున్న మహిళలు (నర్సీపట్నం)

నక్కపల్లి : పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు బుధవారం నక్కపల్లి మండలం ఉద్దండపురం, కొత్తూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యం ప్రజలతో మమేకమయ్యే నాయకులకే పట్టం కట్టాలని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజలకు మేలు చేకూర్చిన వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పండి

యలమంచిలి రూరల్ : చేసిన మేలును మరిచిపోవద్దని, ఐదేళ్ల కాలంలో జగనన్న సుపరిపాలనను, గత టీడీపీ పాలనను బేరీజు వేసుకుని సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతు పలకాలని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు ఓటర్లను కోరారు. యలమంచిలిలోని నాగేంద్రకాలనీ, భవనం వీధుల్లో బుధవారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు.

ఆత్మీయ నేతకు హారతులు

నర్సీపట్నం : నర్సీపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ బుధవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడుతో కలిసి పట్టణంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆయనకు హారతులు పట్టారు.

ఫొటో మార్ఫింగ్ చేసి వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్



సాయికుమార్

విశాఖ సిటీ: మహిళ ఫొటోను మార్ఫింగ్ చేసి నకిలీ జీమెయిల్ ఐడీ ద్వారా పంపించి వేధిస్తున్న వ్యక్తిని విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. బుధవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన యువతి ఒక ప్రముఖ కంపెనీలో పని చేస్తోంది. సదరు యువతికి సంబంధించిన మార్ఫింగ్ ఫొటోతో పాటు చెడుగా అదే కంపెనీలో పనిచేస్తున్న సుమారు 500 మంది ఉద్యోగులకు మెయిల్స్ వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న బాధిత మహిళ ఈ విషయాన్ని కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లింది. దీంతో వారు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతికత సహాయంతో ఆ మెయిల్స్ పంపించింది అదే కంపెనీకి చందిన మాజీ ఉద్యోగి అయిన నగరానికి చెందిన డబ్బీరు సాయికుమార్ అని గుర్తించి అరెస్టు చేశారు. సాఫ్ట్‌వేర్‌లో మంచి పరిజ్ఞానం ఉన్న సాయికుమార్ ఎవరికి దొరకకుండా ఉండేందుకు నకిలీ ఈమెయిల్‌ను క్రియేట్ చేసి వీపీఎన్ ద్వారా ఐపీలను మార్చి యువతిని వేధించాడు. అయినప్పటికీ పోలీసులు చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్నారు.

ఎరుకుమాంబకు జలాభిషేకం

సీతమ్మధార (విశాఖ): దొండపర్తిలో వెలసిన ఎరుకుమాంబ అమ్మవారికి బుధవారం భక్తులు జలాభిషేకం చేశారు. ఆలయ ఈవో జి.వి.రమాబాయి ఆధ్వర్యంలో అమ్మవారికి అర్చకులు శ్రీనివాస్ ఉదయం గణపతి పూజ , పంచామృతాభిషేకం, భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు.

జెండా కూలీల్లా ఉండలేం



సిహెచ్.కొత్తూరులో పార్టీలో చేరిన జనసైనికులతో కంబాల జోగులు, వీసం



ఎమ్మెల్యే కన్నబాబు సమక్షంలో పార్టీలో చేరిన కొండకర్ల వాసులు

- జనసేనకు గుడ్‌బై
- చినదొడ్డిగల్లులో 100 మంది జనసైనికులు వైఎస్సార్‌సీపీలో చేరిక

నక్కపల్లి : మండలంలో చినదొడ్డిగల్లు కొత్తూరు గ్రామానికి చెందిన సుమారు 100 మంది టీడీపీ జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. 30 కుటుంబాలకు చెందిన వీరిని సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పెదిరెడ్డి రాజు, కార్తీక్, వంగలపూడి బాలు, రాహుల్, తూము బాబి, తూము ఈశ్వర్‌రంజిత్, దాడి ప్రసన్న, దాడి దినేష్ దాడి బాల ప్రసాద్, దాడి శ్రీకాంత్, దాడి సాయి, గొల్లపల్లి సమీలు, గొల్లపల్లి సాయి, తూము సునీల్ బాబు, దాడి వాసు, దాడి నాని, గొల్లపల్లి త్రిమూర్తులు, తూము అర్పుత, దాడి రాఘవ, అర్సి రమణ, దాడి సత్తిబాబు, దాడి నరేష్, గొల్లపల్లి సత్యనారాయణ, దాడి అప్పన్న, తూము చినరాజా, తూము బుజ్జి,దాడి ప్రసాద్‌రావు, దాడి గోవిందు, దాడి దొరబాబులతోపాటు మరికొంతమంది ఉన్నారు. వీరంతా మాట్లాడుతూ పవన్‌కల్యాణ్‌పై ఉన్న అభిమానం, నమ్మకంతో ఇన్నాళ్లు జనసైనికుల్లా పని చేశామని, జీవితాంతం జెండా మోయడమే తప్ప అధికారంలోకి వచ్చే ఉద్దేశ్యం లేదనే విషయం పవన్‌కల్యాణ్ వైఖరి ద్వారా అర్థమైందన్నారు. జనసేనకు ఓటేసినా టీడీపీకి వేసినట్లేనన్నారు. జగనన్న చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆయన పరిపాలన పట్ల ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారన్నారు. ఎన్ని పార్టీలు కలిసి పోటీ చేసినా గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యాన్ గాలి బలంగా వీస్తోందన్నారు. గెలిచే పార్టీలో ఉంటే గౌరవం ఉంటుందన్నారు. అవ్వాతాతలు, అక్కా,చెల్లెమ్మలంతా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల నాడి గమనించగలిగామన్నారు. తాము కూడా వైఎస్సార్‌సీపీలో చేరి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడంలో భాగస్వాములవ్వాలనే ఉద్దేశ్యంతో పార్టీలో చేరామన్నారు. కంబాల జోగులు, రామకృష్ణ మాట్లాడుతూ మీరంతా పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని, తప్పుకుండా మీకు తగిన గుర్తింపు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు తోట సత్తిబాబు, గొర్లగోవిందు, సర్పంచ్‌లు చంద్రరావు, భార్గవ్, సురేష్‌వర్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు పాపారావు, జేసీఎస్ కన్వీనర్ సూరాకాసుల గోవిందు, పార్టీ సీనియర్ నాయకులు కంబాల సందీప్, గొర్ల బాబూరావు, లక్ష్మణరావు, కోమర్తి బాబూరావు, దుర్గాప్రసాద్, అప్పారావు, పోతంశెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : వైఎస్సార్‌సీపీలో జోష్ పెరుగుతోంది. ఎమ్మెల్యే కన్నబాబు రాజుకు మద్దతుగా పలువురు కూటమి పార్టీలను వీడి వైఎస్సార్‌సీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. అచ్యుతాపురం మండలంలోని కొండకర్లకు చెందిన సుంకరపు జగదీశ్వరరావు, సానా వీరునాయుడు, రాజబాబు, పచ్చికూర నాగేష్‌తో పాటు పలువురు ఎమ్మెల్యే కన్నబాబు సమక్షంలో బుధవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరందరినీ ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, పార్టీ నేతలు పాల్గొన్నారు. అలాగే పూడిమడక గ్రామానికి చెందిన కాసారపు బాలరాజు, జ్యోతి, అప్పన్నతో పలువురు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే కన్నబాబు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

అప్పన్న చందనోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు

- ఉదయం 3.30 నుంచి 4.30 గంటల వరకే అంతరాలయ దర్శనాలు
- ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్ మల్లికార్జున



ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ మల్లికార్జున. సీపీ రవిశంకర్, జేసీ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, ఎండోమెంట్ ఏడీసీ రామచంద్రమోహన్

మహారాణిపేట: మే 10న జరగనున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆదేశించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, దేవదాయ శాఖ అదనపు కమిషనర్ కె.రామచంద్రమోహన్, ఈవో శ్రీనివాసమూర్తి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్.విశ్వనాథన్, డీఆర్వో కె.మోహన్‌కుమార్, ఇతర విభాగాల అధికారులతో కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో బుధవారం చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా దర్శనాలు ఉంటాయన్నారు. మే 10వ తేదీ ఉదయం 3.30 నుంచి 4.30 గంటల వరకు మాత్రమే అనువంశిక ధర్మకర్త, టీటీడీ నుంచి పట్టువస్త్రాలు సమర్పించే వారికి, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు, దాతలకు అంతరాలయ దర్శనాలు ఉంటాయని స్పష్టం చేశారు. నగరంలో 7 నుంచి 10 బ్యాంకుల్లో టికెట్ల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి, మే 6వ తేదీలోపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది కొండపైకి వాహనాల రాకపోకలను గణనీయంగా తగ్గించేలా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. భక్తులను కొండ దిగువ నుంచి పైకి తరలించేందుకు.. దర్శనం పూర్తయ్యాక కొండ దిగువన దించేందుకు తగినన్నీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విభిన్న ప్రతిభావంతులకు ఆ రోజు సాయంత్రం 4 నుంచి 5 గంటల సమయంలో దర్శనం కోసం శ్లాట్ ఇవ్వాలని చెప్పారు.

ఉమ్మలాడలో డీఎస్పీ సత్యనారాయణ విచారణ



ఉమ్మలాడలో విచారణ చేస్తున్న పరవాడ డీఎస్పీ సత్యనారాయణ

మునగపాక : మండలంలోని ఉమ్మలాడలో బుధవారం సాయంత్రం పరవాడ డీఎస్పీ సత్యనారాయణ పర్యటించారు. ఇటీవల గ్రామంలో జరిగిన వివాదానికి సంబంధించి రెండు వర్గాల నుంచి వివరాలు సేకరించారు. వివాదానికి కల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన సాక్షులను విచారించారు. ఆయన వెంట మునగపాక ఎస్ఐ పి.ప్రసాదరావు ఉన్నారు.

11 మద్యం బాటిళ్ల పట్టివేత

అనకాపల్లి : మద్యం క్వాటర్ బాటిల్స్ తరలిస్తున్న కశింకోట మండలం, వెదురుపర్తి గ్రామానికి చెందిన కె.రోహిత్‌పై కేసు నమోదు చేసినట్టు పట్టణ పోలీస్‌స్టేషన్ హెచ్‌సీ రామకృష్ణ చెప్పారు. కొత్తూరు జాతీయ రహదారి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనకాపల్లి నుంచి వెదురుపర్తికి 11 మద్యం క్వాటర్ బాటిల్స్ తరలిస్తూ అతను పట్టుబడ్డాడని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

8 మంది జూదరుల అరెస్టు

చోడవరం రూరల్ : పట్టణ శివారు బంగారమ్మపాలెం గ్రామంలో జూదం ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ సూర్యనారాయణ తెలిపారు. బుధవారం తమకు అందిన సమాచారం మేరకు చోడవరం పంచాయతీ శివారు బంగారమ్మపాలెం గ్రామం రెవెన్యూ పరిధిలో మారుమూల ప్రాంతంలో పెద్ద ఎత్తున జూదం జరుగుతుండగా తమ సిబ్బందితో కలిసి దాడి చేసినట్టు చెప్పారు. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.18,170 నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

బావిలో పడి వ్యక్తి మృతి



మృతిచెందిన మల్లేశ్వర్రావు

రోలుగుంట : స్థానిక అల్లువారి బావిలో పడి నిండుగొండ గ్రామానికి చెందిన అవుగడ్డి మల్లేశ్వరరావు (43) మృతి చెందాడు. దీనిపై ఎస్ఐ ఎల్.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నిండుగొండ గ్రామానికి చెందిన అవుగడ్డి మల్లేశ్వరావు మంగళవారం రోలుగుంట తన అత్తవారింటికి అల్లు శ్రీరామ్మూర్తి ఇంటికి వచ్చాడు. వారి పొలాలు చూడడానికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో భార్య, బంధువులు పంటభూములు తదితర ప్రాంతాల్లో వెతికినా అతని ఆచూకీ తెలియలేదు. అయితే బుధవారం మధ్యాహ్నం అల్లువారి బావిలో శవమై తేలి ఉన్నాడు. విషయం తెలిసి అతని తల్లి కేశమ్మ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి విచారణ జరిపారు. మల్లేశ్వరరావు బహిర్భూమికి వెళ్లి కాలుజారి బావిలో పడి మృతి చెంది ఉండవచ్చని స్థానికులు తెలిపినట్టు ఎస్ఐ విలేకరులకు తెలిపారు.

900 లీటర్ల సారా పులుపు ధ్వంసం



సారా పులుపు ధ్వంసం చేస్తున్న పోలీసులు

గొలుగొండ : కంఠారం సమీపంలో నాటుసారా తయారికి ఉపయోగించే సారా పులుపును పోలీసులు బుధవారం ధ్వంసం చేశారు. ఎస్ఐ కృష్ణారావు ఆధ్వర్యంలో కంఠారం సమీపంలో ఉన్న కొండ ప్రాంతంలో సారాకి ఉపయోగించే పులుపు ఉన్నట్లు గుర్తించి వాటిని ధ్వంసం చేశారు. సుమారుగా 900 లీటర్లు సారా పులుపు ధ్వంసం చేశామని ఎస్ఐ కృష్ణారావు చెప్పారు. నాటు సారా తయారి, అమ్మకాలు చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో గొలుగొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు



ఎంపీడీవో మన్మథరావుకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న నాగులాపల్లి వలంటీర్లు



రాజీనామా చేసిన పెదకలవలాపల్లి వలంటీర్లు

మునగపాక : మండల వ్యాప్తంగా బుధవారం 140 మందికి పైగా వలంటీర్లు రాజీనామాలు చేశారు. ఎంపీడీవో మన్మథరావుకు రాజీనామా పత్రాలు అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన నేత పవన్‌కల్యాణ్‌లు వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తాము మూకుమ్మడిగా రాజీనామాలు చేసినట్టు తెలిపారు. పేద ప్రజల కోసం తాము కష్టపడి సేవలందిస్తుంటే ఓర్వలేని వారంతా చేస్తున్న విష ప్రచారానికి నిరసనగా తాము రాజీనామాలు చేస్తున్నామంటూ ముక్తకంఠంతో చెప్పుకొచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం తథ్యమని తామంతా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తామని వలంటీర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మునగపాక, నాగులాపల్లి, తిమ్మరాజుపేట, ఒంపోలు, పాటిపల్లి, రాజుపేట, నాగవరం, చెర్లోపాలెం తదితర పంచాయతీల నుంచి వలంటీర్లు రాజీనామాలు చేసిన వారిలో ఉన్నారు.

56 మంది వలంటీర్లు రాజీనామా

రాంబిల్లి : మండలంలో మూడు గ్రామాలకు చెందిన 56 మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు.

పెదకలవలాపల్లి గ్రామానికి చెందిన 21 మంది, వాడనర్సాపురం గ్రామానికి చెందిన 23 మంది, కొత్తపట్నం గ్రామానికి చెందిన 12 మంది రాజీనామా చేసి ఆయా పత్రాలను ఎంపీడీవో ఎస్.వెంకటాచలంకు అందజేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో విధులకు దూరంగా వుండాలన్న నిబంధన అమలు చేయడం, ప్రతిపక్ష పార్టీల తీరును నిరసిస్తూ రాజీనామాలు చేశారు.

టీడీపీలో మోగిన రెబెల్స్

చంద్రబాబు క్షుద్ర రాజకీయాల కారణంగా అట్టడుగు స్థాయికి దిగజారుతున్న టీడీపీకి ఇప్పుడు రెబల్స్ బెడద మొదలైంది. పాడేరు, అరకు నియోజకవర్గాల్లో సీనియర్లను పక్కనబెట్టిన ఆ పార్టీ అధిష్టానానికి తమ సత్తా ఏంటో చూపేందుకు వారంతా సిద్ధమయ్యారు. తిరుగుబాటు అభ్యర్థులుగా పోటీ చేసి తమ తడాఖా చూపిస్తామని అరకులో ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత సివేరి అబ్రహం, పాడేరు టీడీపీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి బుధవారం హెచ్చరించారు. ఇప్పటివరకు అధిష్టానానికి గడువు ఇచ్చామని, అయినప్పటికీ మార్పులేకపోవడంతో ఇక తాము తగ్గేది లేని స్పష్టం చేశారు. విజయం సాధించి తమ సత్తా ఏంటో చూపిస్తామని వారు హెచ్చరించారు.

పోటీ చేస్తా.. గెలిపించండి

- మోసం చేసిన అధిష్టానం
- పార్టీకి తీవ్ర నష్టం చేస్తున్న చర్యలు
- టీడీపీ శ్రేణులతో ఆపార్టీ నేత, ఎస్సీ ఎస్టీ మాజీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం



అరకులోయలో పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహిస్తున్న సివేరి అబ్రహం

అరకులోయ రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో అరకు అసెంబ్లీ స్థానానికి రెబల్‌గా పోటీ చేస్తానని టీడీపీ నేత, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం స్పష్టం చేశారు. మండల కేంద్రం అరకులోయలోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో బుధవారం నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టికెట్ కేటాయించే విషయంలో టీడీపీ అధిష్టానం తనను మోసం చేసిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. పార్టీ కోసం శ్రమించి జెండా మోసిన వారికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. పొత్తులతో పార్టీ కార్యకర్తలను అధిష్టానం మరింత అయోమయంలోకి నెట్టేసిందన్నారు. ఇలాంటి చర్యల వల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఎన్నికల్లో అందరూ సమష్టిగా పనిచేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం టీడీపీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శాస్త్రిబాబు, అప్పారావు, ఇచ్ఛావతి, సివేరి సురేష్, దొన్ను, భూషణ్ పాల్గొన్నారు.

22న నామినేషన్ వేస్తా..

- టికెట్ ఇవ్వకుండా మోసం చేసిన టీడీపీ అధిష్టానం
- అసెంబ్లీకి పోటీ చేసి సత్తా చాటుతా
- ఆ పార్టీ పాడేరు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



అనుచరులను ఉద్దేశించి మాట్లాడుతున్న గిడ్డి ఈశ్వరి

పాడేరు: పాడేరు అసెంబ్లీ టికెట్ కేటాయింపులో తనకు అన్యాయం జరిగినందున టీడీపీ రెబల్ అభ్యర్థిగా పోటీచేస్తానని మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి స్పష్టం చేశారు. బుధవారం ఆమె కుమ్మరిపుట్టులోని తన నివాసంలో అనుచరులతో సమావేశం నిర్వహించారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్న తరువాత రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉనికి లేని టీడీపీకి తాను శక్తివంచన లేకుండా కృషి చేసి జీవం పోశానని, టికెట్ కేటాయింపులో నిలువునా పార్టీ అధిష్టానం మోసం చేసిందని ధ్వజమెత్తారు. కార్యకర్తలు, అనుచరుల అభీష్టం మేరకు ఈనెల 22న భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేస్తానని ప్రకటించారు. ఇప్పటికే టీడీపీ అభ్యర్థిగా కిల్లు రమేష్‌నాయుడు పేరును అధిష్టానం ప్రకటించడం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఆమె ప్రకటనతో టీడీపీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది.

క్లుప్తంగా

రంజాన్ వేడుకల్లో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



సెయింట్ జాన్స్ స్కూలు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

కశింకోట : స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్లో బుధవారం రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండగ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూలు డైరెక్టర్ బత్తుల నోబుల్‌కుమార్, కరస్పాండెంట్ అనూరాధ, ప్రిన్సిపాల్లు రూపనందిని, షాజాదీ, అకడమిక్ ఇన్‌చార్జి చంద్రమౌళి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై గ్రామసభ



గ్రామసభలో మాట్లాడుతున్న సీఐ వినోద్‌బాబు

కశింకోట : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, లేదంటే చట్టపరంగా చర్యలు తప్పవని సీఐ ఎం. వినోద్ బాబు హెచ్చరించారు. మండలంలోని తాళ్లపాలెంలో బుధవారం రాత్రి ఎన్నికల ప్రవర్తనా నియమాళిపై అవగాహన కల్పిస్తూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా యువత అనవసరంగా వి వాదాల్లో తలదూర్చ వద్దన్నారు. దీనివల్ల కేసుల్లో ఇరుక్కుని బంగారు భవిష్యత్తు నష్టపోవలసి వస్తుందని హెచ్చరించారు. ఎస్ఐ రమేష్‌బాబు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రామాలయంలో సప్తాహం

నక్కపల్లి : ఉపమాకలోని కోదండ రామాలయంలో ఈనెల 17న జరిగే శ్రీరామ నవమిని పురస్కరించుకుని సప్తాహం ఏర్పాటు చేశారు. ఏడురోజుల పాటు భజన బృందాలు నిరంతరం భజన గీతాలు ఆలపిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉపమాక, ఉద్దండపురం, మంగవరం, కృష్ణాపురం గ్రామాలకు చెందిన భక్తులు ఆలపించిన భజన గీతాలు ఆకట్టుకున్నాయి.

బెల్లం ధరలు



అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు బుధవారం 4,683 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	3,850	4,340
మొదటి రకం	3,620	4,270
రెండో రకం	3,440	3,970
మూడోరకం	3,290	3500

అనకాపల్లి సినిమాలు

లవ్‌గురు	రాజా
గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ (తెలుగు 3డి)	సత్యనారాయణస్క్రీన్-1
ఐమాక్స్	సత్యనారాయణస్క్రీన్-2
గీతాంజలి	షిర్డిసాయి
ఫ్యామిలీ స్టార్	పర్తిసాయి
మంజుమ్మెల్ బాయ్స్	వెంకటేశ్వర
ప్రేమలు	శ్రీసత్య
డీజే టిల్లు-2	రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్త నిధి కేంద్రంలో 34 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-10 యూనిట్లు, బీ పాజిటివ్-10 యూనిట్లు, ఓ పాజిటివ్-9 యూనిట్లు, ఏబీ పాజిటివ్-5 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (9703619706) నంబరును సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా బుధవారం 337 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 311 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (08924223595)ని సంప్రదించవచ్చు.



కలెక్టర్ చాంబర్



జీవీఎంసీ కల్యాణ మండపం మేడపైన జిల్లా స్థాయి అధికారుల కోసం సదుపాయాల ఏర్పాటు



జీవీఎంసీ స్థలంలో కలెక్టర్, జేసీ వసతి గృహ నిర్మాణ పనులు

ప్రజాహితం.. ప్రభుత్వ లక్ష్యం

- ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ కార్యాలయాలు
- రూ. 3 కోట్ల 80 లక్షలతో కలెక్టర్ చాంబర్, వసతి గృహం ఏర్పాటు
- గాంధీనగరం జీవీఎంసీ కల్యాణ మండపంలో ఏర్పాటుకు చర్యలు

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులైన అధికారులు జనావళికి అందుబాటులో ఉంటేనే ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయి. తమ సమస్యలను సులువుగా అధికారులకు విన్నవించుకునే అవకాశం ప్రజలకు కలుగుతుంది. ఇది గమనించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కలెక్టర్ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. గాంధీనగరం జీవీఎంసీ కల్యాణ మండపంలో తాత్కాలిక కలెక్టర్ కార్యాలయాన్ని రూ. కోటి 80 లక్షలతో రూపొందిస్తోంది



కలెక్టర్ కార్యాలయంలో కొత్త కుర్చీలు

అనకాపల్లి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాల విభజనలో భాగంగా అనకాపల్లి జిల్లా కేంద్రంగా సుమారు మూడు సంవత్సరాల క్రితం ఏర్పడింది. విశాఖ జిల్లాలో అనకాపల్లి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. వైఎస్సార్‌సీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా జిల్లా ఏర్పాటు చేయడమే కాకుండా ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన నినాదంతో పరిపాలన కొనసాగుతోంది. కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత కలెక్టర్, ఎస్పీ వంటి జిల్లా స్థాయి అధికారులు రావడంతో విశాఖ వరకు వెళ్లే అవసరం తగ్గింది. కొత్త జిల్లాలో ప్రజల సమస్యలను నేరుగా కలెక్టర్ స్థాయి అధికారులకు విన్నవించుకునే అవకాశం ప్రజలకు దక్కింది. అనకాపల్లి పట్టణానికి సుమారు 5 కిలో మీటర్ల దూరంలో కలెక్టర్ కార్యాలయాన్ని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ పనులపై కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలంటే అనకాపల్లి నుంచి శంకరం పంచాయతీలో గల కలెక్టర్ కార్యాలయానికి వెళ్లేందుకు ప్రజలు ఆటోలు, ద్విచక్ర వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చేది. దీనివల్ల వృద్ధులు, చిన్న పిల్లల తల్లులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రజల సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ పట్టణ పరిధిలోనే ఉంటూ ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండడం వల్ల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు మేలు జరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని గాంధీనగరం జీవీఎంసీ కల్యాణ మండపంలో తాత్కాలిక కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రూ. కోటి 80 లక్షలతో జీవీఎంసీ కల్యాణ మండపాన్ని ఆధునికీకరించి, ప్రభుత్వ పాలన ఇక్కడి నుంచే నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. కల్యాణ మండపం మేడ పైన జిల్లా ప్రధాన అధికారులు ఉండేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరో 10 రోజుల్లో ఈ భవనాన్ని పూర్తి హంగులతో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. త్వరలో అందుబాటులోకి కలెక్టర్, జేసీ గెస్టుహౌస్ కల్యాణ మండపం సమీపంలో ఉన్న జీవీఎంసీ ప్రభుత్వ క్వార్టర్స్ స్థలంలో రూ. 2 కోట్లతో కలెక్టర్, జేసీ వసతి గృహాల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మరో 6 మాసాల్లో పూర్తి స్థాయిలో నిర్మించి ఇచ్చేందుకు జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు.



గాంధీనగరం జీవీఎంసీ కల్యాణ మండపంలో రూపుదిద్దుకుంటున్న కలెక్టర్ కార్యాలయం

దొడ్డి రామునాయుడు కృషి అభినందనీయం



దొడ్డి రామునాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోకనాథం తదితరులు

అనకాపల్లి : పుచ్చలపల్లి సుందరయ్య ప్రోద్బలంతో విశాఖ జిల్లాలో సీపీఎం పార్టీ విస్తరించడానికి దొడ్డి రామునాయుడు ఎంతో కృషి చేశారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో దొడ్డి రామునాయుడు 41వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుది శ్వాస విడిచే వరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించారన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి బలహీన వర్గాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. పార్టీని జిల్లాలోనే కాకుండా అనకాపల్లి గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ, వి.వి. శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్, ఎ.రాజు, కె. ఈశ్వరరావు, కె.తెల్లయ్యబాబు, నూకఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

'ఆటిజం'పై అవగాహన



కశింకోటలో ఆటిజం గురించి వివరిస్తూ ప్రదర్శన

కశింకోట: ఆటిజం వ్యాధి కాదని, మెదడులో కొన్ని రసాయన మార్పుల వల్ల ఏర్పడే బుద్ధి మాంద్యం అని ప్రత్యేక ఉపాధ్యాయుడు కె.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ ఆటిజం దినోత్సవాన్ని పురస్కరించుకుని కశింకోటలోని భవిత స్కూలులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఆటిజం గురించి వివరిస్తూ ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆటిజం ఉన్న పిల్లలకు శిక్షణ ఇస్తే ఇతర పిల్లల్లా ప్రతిభ కనబరిచి రాణించగలరన్నారు. ఆటిజం ఉన్న పిల్లలు సాధారణంగా వినికిడి లోపం, ముఖాముఖి మాట్లాడలేకపోవడం, మాటలు సరిగా రాకపోవడం, రుచి, వాసన గుర్తించలేకపోవడం, తోటి వారితో కలిసి ఉండలేకపోవడం తదితర లక్షణాలు కలిగి ఉంటారన్నారు. ఇటువంటి పరిస్థితి నివారించాలంటే మహిళలు గర్భం దాల్చినప్పుడే తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం, ఒత్తిడి లేని జీవితాన్ని గడపడం వంటివి పాటించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యవతి, ఐఈఆర్‌టీ బి.వి.రమణమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేందుకు సహకరించాలి



గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భరత్‌కుమార్

- ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్



బయ్యవరంలో అవ్వను ఓటు అడుగుతున్న మలసాల భరత్‌కుమార్



మలసాల భరత్‌కుమార్‌కు మంగళ హారతులు పడుతున్న మహిళలు

కశింకోట : జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సంపూర్ణ సహకారం అందించాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ కోరారు. మండలంలోని బయ్యవరంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు పట్టి సత్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసి రానున్న ఎన్నికల్లో విజయం చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాలకు, ప్రధానంగా మహిళలకు చేసినంత మేలు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. విద్యావంతుడినైన తనను దీవించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడిని, తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు అందిస్తామని తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు మలసాల కిషోర్, పార్టీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు గొన్నా నాగసత్యనారాయణ, పార్టీ స్థానిక నాయకులు గొల్లవిల్లి నానాజీ, గొల్లవిల్లి బాబూరావు, నార్ని శ్రీనివాసరావు, బరుకు హరీష్, నాగరాజు, జనపరెడ్డి అప్పారావు, అగ్గాల శ్రీను, సిద్ద శ్రీను, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

19న నృసింహస్వామి తిరు కల్యాణోత్సవం

అనకాపల్లి : గవరపాలెం దిబ్బవీధి శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఈనెల 19న స్వామి వారి తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ తెలిపారు. ఆలయ ఆవరణలో కల్యాణ గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దేవాలయంలో ఈనెల 19న స్వామి వారి తిరుకల్యాణోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. సింహాచలం తర్వాత అనకాపల్లిలో వరాహ లక్ష్మీ నృసింహస్వామి ఆలయాన్ని మళ్ల దాసుడు తాతయ్యలు నిర్మించారని ఆమె పేర్కొన్నారు. సింహాచలం దేవాలయంలో ఎటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారో అవన్నీ ఇక్కడ నిత్యం జరుగుతాయన్నారు. మే 10వ తేదీన జరిగే స్వామి వారి చందనోత్సవం (నిజరూప దర్శనం) జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రి 2 గంటలకు మేలుకొలుపు, 2.30 గంటలకు స్వామి చందనం ఒలుపు, తెల్లవారు జాము 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. సాయంత్రం 6.30 గంటలకు పంచామృతాభిషేకాలు, సహస్ర కలశాభిషేకాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు, వీధిపెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



కాంతారా నృత్యం ప్రదర్శిస్తున్న కళాకారులు

అనకాపల్లి: ఉగాదిని పురస్కరించుకుని స్థానిక రింగ్ రోడ్డు పెంటకోట కన్వెన్షన్ హాల్లో బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు బిఎస్ఎంకె.జోగినాయుడు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు మనసుకు ఆహ్లాదం కలిగిస్తాయన్నారు. క్లబ్ గౌరవాధ్యక్షుడు నర్సింగరావు, చైర్మన్ పిఎస్.అప్పారావు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి బర్నికాన శ్రీనివాసరావు, క్లబ్ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

వంద రోజులు పని కల్పించాలి

మాకవరపాలెం: ఉపాధి హామీ పథకం వేతనదారులకు వంద రోజుల పాటు పని కల్పించేందుకు ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో చంద్రరావు ఆదేశించారు. మండలంలోని పైడిపాల, బూరుగుపాలెం, తూటిపాలలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన బుధవారం పరిశీలించారు. మస్తర్లను తనిఖీ చేసి, కూలీలతో మాట్లాడారు. పనిప్రదేశాల్లో తాగునీరు, టెంట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.

రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ సేవలు



కింతాడలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి నిర్మల

కె.కోటపాడు: కింతాడ, సింగన్నదొరపాలెం గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని బుధవారం చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల నిర్వహించారు. కింతాడలో 133 మందికి, సింగన్నదొరపాలెం గ్రామంలో 89 మందికి ఆరోగ్య పరీక్షలను జరిపి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: మండలంలోని రెండు గ్రామాల్లో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. కింతలి పీహెచ్‌సీ పరిధి కె.వల్లాపురంలో 72 మందికి ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ బొడ్డేడ రవితేజ వైద్య సేవలందించారు. వద్దాది పీహెచ్‌సీ పరిధి జి. అగ్రహారంలో వైద్యాధికారి శకుంతల ఆధ్వర్యంలో 40 మందికి వైద్య సేవలు అందించారు.

అందరి సహకారంతోనే బాల్యవివాహాల కట్టడి



సమావేశంలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ ఏసీడీపీవో శశికళ

అనకాపల్లి: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఏసీడీపీవో టి.శశికళ అన్నారు. మండలంలోని బవులవాడ పంచాయతీ ఆర్‌వీఎస్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల రెండు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఎక్కడైన బాల్య వివాహాలు జరిగితే దగ్గరలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో గానీ లేదా సచివాలయాల్లో గానీ తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, కృష్ణవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను సమర్పిస్తున్న వలంటీర్లు



వలంటీర్ల రాజీనామ పత్రాలను స్వీకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి

అనకాపల్లి/తుమ్మపాల: మండలంలోని శంకరం, బట్లపూడి గ్రామాలకు చెందిన పది మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. శంకరం సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మికి తమ రాజీనామా పత్రాలను అందించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో నాలుగేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం అందించిన ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలకు ఇంటికే అందించామన్నారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రతిపక్ష పార్టీలు తమపై నిందలు వేసి అవమానిస్తున్నాయని తెలిపారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయ్యేందుకు తామంతా శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ 10 మంది వలంటీర్ల నుంచి రాజీనామా పత్రాలు తీసుకున్నామని, వాటిని ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆమోదింపజేయనున్నట్లు తెలిపారు.

నాలుగు గ్రామాల్లో ఉపాధి పనుల పరిశీలన



జన్నవరంలో ఉపాధి మస్తర్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాంబాబు

నాతవరం: మండలంలోని జన్నవరం, జగ్గంపేట, జె.గూడెం, గునుపూడి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ఎంపీడీవో రాంబాబు పరిశీలించారు. ఉపాధి వేతనదారులకు వేస్తున్న మస్తర్ వివరాలను, రికార్డులను తనిఖీ చేశారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి వేతనదారుడు 100 రోజుల పనిదినాలను పూర్తి చేయాలని సూచించారు. రోజువారీ వేతనాన్ని రూ.300 పెంచినట్టు చెప్పారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం వేగంగా పనులకు హాజరుకావాలని, వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏపీవో చిన్నారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా భావనారుషి, భద్రావతిల కల్యాణం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

మునగపాక : తోటాడలో పురాతన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి భావనారుషి, భద్రావతిల కల్యాణం ఘనంగా జరిగింది. ముందుగా ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. వేద పండితుల మంత్రోశ్చరణల నడుమ కల్యాణం నిర్వహించారు.పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణం తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ధర్మకర్తలు దొడ్డి త్రినాథ్, సన్యాసిరావు, సన్యాసిరావు, తాతబ్బాయి కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాంబిల్లి: కొత్తపేటలో భద్రావతి సమేత భావనారుషేశ్వరస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు.